కథ

టి.రెహతాజ్ బేగం

# మై సన్.. హేమంత్

"మే ఐ కమ్ యిన్ మామ్"

శేఖర్ డోర్ తీసి కాబిన్‌లోకొస్తూ అడిగాడు. నేను తల పంకించి ఎదురుగా వున్న కుర్చీవైపు చూపించాను. శేఖర్ ఈమధ్యే ఈ కంపెనీలో జాయినయ్యాడు. చాలా ఏక్టివ్. యింటర్వ్యూలోనే నేను చాలా యింప్రెసయ్యాను. ఓ డీల్‌కి సంబంధించి పావుగంట చర్చ జరిగాక, ఫైల్‌లో సిగ్నేచర్ పెడుతూ అడిగాను. "చాలా అర్జెంట్ అంటూ లీవ్‌లో మీ ఊరెళ్ళారు. ఏదైనా ప్రాబ్లమా?" అని అతడు నాల్రోజులు తర్వాత కన్పించడంతో, సాధారణంగా ఈ విషయం అడిగేదాన్ని కాదు. కానీ అతడిది విలేజ్ బాక్‌గ్రౌండ్ కావటం వల్ల, అతడి విషయాల్లో నాక్కొంత క్యూరియాసిటీ వుంటుంది.

చిన్న గ్రామాల నుండి కూడా శేఖర్ లాంటి యువకులు చదువు పూర్తవగానే ఉద్యోగమంటూ ఓసారి సిటీకొచ్చేసి యిక్కడే సెటిలయ్యే ప్రయత్నాలు జరుగుతున్న ఈరోజుల్లో..సిటీ వాతావరణం తప్ప యింకోదాన్నెరుగని మా అబ్బాయి హేమంత్ వ్యవసాయమంటూ పల్లెదారి పట్టటం..ఏడాది నుండి నాకు రోజుకోసారైనా ఆశ్చర్యం, నిరాశా కల్గిస్తున్న విషయం.

"పెద్ద సీరియస్ ప్రాబ్లమేమీ కాదు. మా అమ్మకు ఒంట్లో బాలేదు. అక్కడ మా ప్రాపర్టీకి, పొలాలకు సంబంధించి అమ్మకాలుండటంతో వెళ్ళాల్సొచ్చింది" అన్నాడు.

శేఖర్ అతని తల్లిదండ్రులకు ఒక్కడే సంతానమని తెలిసి ఓ సలహా విసిరాను అప్రయత్నంగా. "మీ పేరెంట్స్‌ని మీతోపాటు యిక్కడికే తీసుకురావచ్చుగా" అని. ఇన్‌ఫాక్ట్ దాని జవాబు నాకు తెలుసు. ఓలాంటి లైఫ్ స్టైల్ అలవాటైనవారు యింకో దాంట్లో మారేందుకు యిష్టపడరని. చుట్టూ వున్న వాతావరణం నచ్చకపోతే యిమడటం కష్టం మరి.

అతడు వెళ్తుంటే హేమంత్ గుర్తొచ్చాడు. అయినా ఏ క్షణంలో వాడు మరుపొస్తున్నాడని.

శేఖర్ మళ్ళీ వచ్చాడు. చేతిలో ఓ బాక్స్, దాంతో పాటు ఓ ఎన్వలప్ పట్టుకుని "యిందాక మరిచా..హేమంత్‌గారు దీన్ని మీకివ్వమన్నారంటూ"

ఆశ్చర్యపోయాను, హేమంత్‌తో యితడికెలా పరిచయం వుందని. ఆరాతీస్తే చెప్పాడు అతడిది కూడా 'యాగంటపల్లే'నని

"పల్లెలో ఫామిలీ ఫ్రెండ్‌గా పరిచయం. మొన్న ఊరెళ్ళినప్పుడు మాటల్లో చెప్పా. యిక్కడ జాయినయ్యానని. అప్పుడే మొదటిసారి తెల్సింది హేమంత్ మీ.." అతను అర్థోక్తిలో ఆపేసాడు. నా మొహం గంభీరంగా మారిపోయిందేమోమరి. ఎవరైనా కొత్తవారి ముందు యిలాంటివి ప్రస్తావన కొస్తే నా మూడ్ అదోలా అయిపోతుంది. హేముపై కోపమొస్తుంది. యిలాంటి ఎంబారసింగ్ సిచుయేషన్స్‌కి కారణం వాడేనని. శేఖర్ దగ్గర్నించి ఎన్వలప్ అందుకుంటూ "థాంక్స్" అని మాత్రం అనగలిగా.

బాక్స్‌లో స్వీట్స్, లోపల ఓ లెటర్ వుంది వాడి చేతి రాతలో-

"గడిచిన ఈ 365 రోజుల్లో చాలా మార్పులు జరిగాయి. ఒక్క నీ కోపం తగ్గటంలో తప్ప. లైఫ్‌లో కొన్నింటిని మనం అదుపు చేయలేం, వాటిని యథాతథంగా స్వీకరించటం తప్ప. ఐయామ్ సారీ మామ్. నా డెసిషన్ వల్ల నువ్వు గాయపడ్డావని తెలుసు. క్షమించి యిప్పటికైనా యిక్కడికొస్తావని ఎక్స్‌పెక్ట్ చేస్తున్నా"

రివాల్వింగ్ ఛైర్ మెల్లగా వెనక్కు వాలుతుంటే కళ్ళు మూసుకున్నా. బైట గార్డెన్‌లో గుల్మోహార్, కాబిన్‌కున్న అద్దాల కిటికీల్లోంచి తొంగి నన్నే చూస్తున్నట్లన్పించింది.

సంవత్సరం క్రితం..ఇక్కడే, యిలాగే, కనీసం నేను కలలో కూడా వూహించని విషయాన్ని నా ముందు ప్రతిపాదించాడు. నా యిరవై ఎనిమిదేళ్ళ కల, మై సన్...హేమంత్!

"కంపెనీలో వాడి పోస్ట్‌కు రిజైన్ చేసి మా సొంతూరు యాగంటిపల్లెకు వెళ్ళి వ్యవసాయం చేసుకుంటానని"

ఆ విషయం యింటికెళ్ళాక పెద్ద గాలివానలా మారింది.

"హేము వాళ్ళ తాతగారిది పల్లెటూరు 'యాగంటిపల్లె' తరాలుగా వారిది రైతుకుటుంబం. అప్పటికి మాక్కూడా వ్యవసాయం తప్ప యింకోటి తెలీదు. కానీ నష్టాల దెబ్బల్నించి తేరుకోలేక మేము సిటీకి వచ్చేసాం. అదో మంచి డెసిషన్ అని నాకిప్పటికీ అన్పిస్తుంది. మా జీవితాల్నే మార్చేసింది. మావయ్యగారికి వ్యవసాయం ప్రాణంతో సమానం. దాన్నాయన ప్రేమించేవారు, ఆరాధించేవారు. బతికున్నంతకాలం పల్లెలో పొలాల మధ్య గడిపారే తప్ప మాతోబాటు యిక్కడికి మాత్రం రాలేదు. అదే లక్షణం 'హేము'క్కూడా అబ్బిందన్పిచ్చింది. "చదూకునే రోజుల్లో నా చదువుకూ, వ్యవసాయానికీ సంబంధించి నాక్కొన్ని ఏంబిషన్స్ వుండేవి. వాటినిప్పటికైనా పూర్తి చేయాలి" అంటూ వాడు ముగించినప్పుడు.

కోడలు కూడా వాడికే వంతపాడింది. కానీ వాడు చెప్పేవి ప్రాక్టికల్‌గా సాధ్యం కావని నా విశ్వాసం.

చదువు పూర్తవగానే బిజినెస్ వ్యవహారాల అప్పగింత..పెళ్ళి..చింటూ పుట్టటం..మేం కోరుకున్నట్టే అంతా సాఫీగా సాగుతోందనుకుంటే యిలా జరిగింది.


అక్కడికీ వాణ్ణెలాగైనా కన్విన్స్ చేయండంటూ ఆయన్ని పురమాయిస్తే వాడి మనసు మార్చలేక సందేశాన్ని మోసుకొచ్చారు. ఈ తతంగం చాలా రోజులు సాగింది.

బయల్దేరేముందు రోజు వాడన్న మాటలు నాకింకా గుర్తే. అప్పుడూ అదేనన్నాడు. "లైఫ్‌లో కొన్నింటిని మనం అదుపు చేయలేం, వాటిని యథాతథంగా స్వీకరించాలి."

శుష్కించి రాలిపోయిన ఆకుల్లా కన్పిస్తున్నాయమ్మా రోజులన్నీ అన్నీ ఒకే రకంగా చాలా నిర్వేదంగా.

ఇప్పుడున్న లైఫ్‌స్టైల్‌ని వదిలేసి, ఎక్కడో దూరంగా ఓ మారుమూల పల్లెకు వెళ్ళి కొత్తజీవితం ప్రారంభించాలనుకోవటం నేనీరోజు తీసుకున్న నిర్ణయం కాదు, అలాగే దానివెనుక ఒక్కటని కాదు, చాలా కారణాలున్నాయి.

మొదటిది ఈ ఉరుకుపరుగుల కార్పొరేట్ లైఫ్‌కి దూరంగా వెళ్ళి స్ట్రెస్ ఫ్రీ లైఫ్‌ని గడపాలి. రెండోది ప్రకృతిలో సజీవంగా బ్రతికే అవకాశం కల్పించే అగ్రికల్చర్ అంటే నాకెంత ఆసక్తో మెడిసిన్ సీటొదిలేసి అగ్రికల్చరల్ యిన్‌స్టిట్యూట్‌లో చేరినప్పట్నించీ నీకు తెలుసు. అభివృద్ధి చెందుతున్న వ్యవసాయ పద్ధతులు మారుమూల గ్రామాల రైతులక్కూడా తెలియాలి. ప్రయోజనం కల్గించాలి. ఆ దిశగా నా వంతు కృషి నేను



చేయాలి.మనకు నచ్చేది, యింకొకరికి మేలు చేసేది చేయటంలో తప్పులేదుగా.

వీటన్నిటికంటే యింపార్టెంట్ తాతయ్య, నాన్న వ్యవసాయం చేసిన పొలాల్లో పచ్చని పంటలు పండించాలి.

ఇన్నాళ్ళూ పక్కకున్న విషయాలన్నీ, ఈమధ్య నన్నెంతగా డామినేట్ చేస్తున్నాయంటే, గడిచిన ఆర్నెల్లలో నాలో ఏమేర మానసిక సంఘర్షణ జరిగిందో నువ్వూహించలేవు" వాడు చాలా ప్రశాంతంగా చెప్పుకుపోతున్నడు. మొహంలో ఏమాత్రం అలజడీ కన్పించనీయకుండా.

మరి కంపెనీకి నిన్ను ఎమ్.డి. చేయాలనుకున్న నాకల ఏమవ్వాలని నేను అడగలేదు. వాడూ ఆ విషయానికి సంజాయిషీ చెప్పలేదు. వాడివైపు నుంచి జస్టిఫై చేసుకున్నాడే తప్ప మా గురించి ఆలోచించలేదు.

ఎంత ప్రయత్నించినా ఆ క్షణంలో కోపం తప్ప యింకే ఫీలింగ్ కలగలేదు. ఎన్ని కారణాలున్నా వాడి ప్రయాణం నాకు చిన్నపిల్లాడి ఆటలాగే తోచింది. ఆపాలన్పించింది. అల్టిమేటం యిచ్చా. వాడు వెళ్ళిపోయాడు.

ప్రియా, అల్లుడూ ఫారిన్ నుంచొచ్చేసారు. బలవంతం చేసి కంపెనీలో హేమంత్ స్థానాన్ని ప్రియకిచ్చా.

మాట పట్టింపుల్లో మేమిద్దరం ఒకరికొకరం ఏమాత్రం తీసిపోం. ఈ పట్టింపుల్లో మామధ్య దూరం ఎంత పెరిగిందంటే ఫోన్‌లో మాట్లాడుకోవడం కూడా కరువైపోయింది. కానీ..నిజం ఒప్పుకుతీరాలి. కొడుకూ, కోడలూ, మనవడు వున్నప్పటి శోభ, యింటికిప్పుడు లేదు. ఆయన కూడా చాలా ముభావంగా తయారయ్యారు.

కళ్ళు తెరిచి చూసా.. చేతిలో ఉత్తరం రెపరెపలాడుతోంది గాలికి.

★ ★ ★

రాత్రి భోజనాలు ముగించి లాప్‌టాప్ ముందేసుక్కూర్చున్న ఆయన చేతికిచ్చా ఉత్తరం. కళ్ళజోడు సరిచేసుకుంటూ దాచే ప్రయత్నం చేసినా, ఆ కళ్ళలో తడి నా చూపు దాటిపోలేదు.

వాడిని తప్పుబడుతూ నే చెప్పే డైలాగ్స్ అలవాటుండటం వల్లనేమో, తనే మొదలెట్టేసారు. "ఏదేమైనా వాణ్ణి మననుంచి వేరు చేసుకోలేంగా! జరిగిపోయినవి ఎలాగూ తిరిగి తెచ్చుకోలేం. కనీసం అందినన్ని క్షణా

లన్నైనా ఒడిసిపట్టుకుందాం. ఎవరెక్కడ ఉండాలను కున్నా అప్పుడప్పుడూ కలుస్తుంటే సరిపోతుంది. పిల్లల్తో కలిసుండీ కొన్ని రోజులూ సంతోషంగా గడిచి పోతే చాలవూ"

గతాన్ని గుర్తుచేయబోయిన నన్ను ఆపి మళ్ళీ అందుకున్నారు. "తరాలు, శతాబ్దాలు గడిచిపోతు న్నాయ్ సుచిత్రా..కానీ తల్లిదండ్రులకు పిల్లలకు మధ్య ఏదో అగాధం మాత్రం అలాగే వుంటుంది. ఎంతగా మనం పిల్లల్తో ఫ్రెండ్స్‌లా వున్నా కూడా. వాడికేం కావాలో మనమెప్పుడూ అడగలేదు...స్పష్టంగా వాడూ చెప్పలేదు. వాడిదాకా ఎందుక, మనకూ నాన్నకూ మధ్య ఆ గాప్ కారణంగానేగా మనం బిజినెస్ అంటూ యిటొచ్చాం, ఆయన అక్కడే వుండిపోయారు. అప్పటి మన నిర్ణయాన్ని సమర్థించుకుంటే యిప్పటి వాడి నిర్ణ యాన్నీ సమర్థించాల్సిందే.

హేముకు తనకనువైన దారిలో నడిచే స్వేచ్ఛ వుంది. దాన్ని కాదనలేం. దాంతోవాడు కుటుంబ బాధ్యతనూ గుర్తుంచుకున్న ప్పుడు మనం రెంటినీ సమంగా భావించాలే తప్ప, రెండిట్లో ఏదె క్కువో పోల్చి చూడలేంగాం. వాడు మనల్ని మర్చిపోయుంటే యిప్పుడిది వచ్చుండేది కాదు" అంటూ లెటర్ నా చేతికిచ్చారు.

నేను కాదనలేదు. ఎందు కంటే ఒప్పుకోవటం యిష్టం లేకపోయినా అదే వాస్తవం.

* * *

'పల్లె'లో బస్సు దిగాక సర దాగా ఎడ్లబండి మాట్లాడు కున్నాం. మట్టిదారి గతుకుల్లో బండి కుదుపులకు జడుసుకు న్నప్పుడల్లా కేకలు పెడ్తూ మొత్తానికి యిల్లు చేరుకున్నాం.

ఒకప్పుడు మావయ్యగారు కట్టిచ్చిన మండువా యింటినే రీమోడల్ చేయించాడు. ముచ్చ టగా వుంది, గుమ్మానికి పచ్చటి మామిడితోరణాలు, లోగిలిలో కొబ్బరి చెట్లతో. కోడలు ఆప్యాయంగా లోపలికి పిలుచుకెళ్ళింది. తండ్రీకొడు కులు గుమ్మం వద్దే వాటేసుకుని మరీ ఆనందభాష్పాలు రాల్చారు. హేము తల నిము రుతూ అడిగా "పిల్లాడేడీ కన్పించట్లేదని"

"చింటూ స్కూలు కెళ్ళా డంది కోడలు"

దొడ్లోంచి కోసుకొచ్చిన అరిటాకుల్లో కబుర్లా డుతూ భోం చేసాం.

ఆ సాయంత్రం యింటికి ఓ ఫర్లాంగు దూరంలో వున్న మా పొలాలవైపు పిలుచుకెళ్ళాడు హేము. మేమూరొదిలేటప్పుడు బీడుపడ్డ పొలాలు ఈవేళ పచ్చగా కళకళలాడుతున్నాయి. అదంతా హేము శ్రమకు ప్రతిఫలమేనని తెల్సింది. ఆ పక్కనున్న నిమ్మ తోటలో, పంప్‌సెట్‌లోంచి నీళ్ళు కిందకి దూకుతుంటే ఏర్పడ్డ పిల్లకాలువలో చాలాసేపు ఆడుకున్నాం. చింటూ కేరింతలు కొడ్తుంటే హేము సంబరపడిపోతు న్నాడు. నాకైతే నా బాల్యం గుర్తొచ్చింది.

ఇలాంటి అనుభూతులు హేముకు చాలా తక్కువ. కంపెనీ విషయాల్లో ఎప్పుడూ బిజీగా వుండటం వల్ల నేను అలాంటి విషయాల్లో ధ్యాస పెట్టకలేపోయానని, ఎందుకో ఓ క్షణం గిల్టీగా అన్పించింది.

వచ్చేటప్పుడు వాడి ప్రయోగాలకు కేటాయిం చిన భూమిపై పడింది దృష్టి. అందులో ఏవో కొత్తర కాల వంగడాలు కన్పించాయి. 'ప్రకృతి ప్రయోగశా లలా' అన్పించింది.

* * *

ఆ మర్నాడు, సాయంత్రం కోడలితో కలిసి గుడికె ళ్ళొస్తుంటే ఆ ఊరి సర్పంచ్‌గారెందుకో వాళ్ళింటికి పిలుచుకెళ్ళారు బలవంతంగా. శేఖర్ వాళ్ళబ్బాయేనని అప్పుడే తెల్సింది. దాంతోబాటు మా అబ్బాయికి సంబంధించి కూడా ఆసక్తికరమైన విషయాలు తెలి సాయి.

ఆయన భార్యను పిలిచి పరిచయం చేసాడు.

"అబ్బాయక్కడ ఎలా వుంటున్నాడోనని నాకె ప్పుడూ దిగులేనంది. వాడికి వంట కూడా చాతవదు. హోటల్ భోజనంతో ఎలా పడ్తున్నాడో" అందావిడ.

"మరి ఇక్కడే వుండరా పొలం చూసుకుందాం. అక్కడ యింకొకరి కింద ఉద్యోగం చేస్తూ సంపాదించే దేదో, ఉన్నచోటే పనిచేస్తూ సంపాదించొచ్చు కదా, పైపెచ్చు భూమి మనది, అధి కారం మనదిలా వుంటుం దని చెప్పా. వినలేదు" అన్నారు సర్పంచ్‌గారు.

ఆవిడ కాఫీ అందిస్తూ "బావుంది. వాడి తెలివంతా యిక్కడ వృధా అయ్యేందు కేనా అంత కష్టపడి చదు కుంది. సిటీలో ఉద్యోగం చేయటం, పొలంలో విత్త నాలు నాటుకోవటం ఒక్క టేనా" దబాయిస్తున్నట్టుగా

## సమయం చూసి...

తమిళ చిత్రం 'జగ్గూభాయ్'లో శ్రియకి తల్లి వేషం వేయమంటే ససేమిరా కుదరదని స్నేహ చెప్పేసింది కదా! ఇప్పుడా వేషానికి టాబుని అడిగా రట నిర్మాతలు. వేయడానికి రెడీయే కాని 75 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేసిందిట టాబు. అసలు శ్రియనే డబుల్ రోల్ చేయమని అడిగితే అబ్బే కుదర దని చెప్పింది శ్రియ. దీంతో ఆమెకి తల్లిగా నటించే తార విషయమై తంటాలు పడుతున్నాడు దర్శకుడు రవికుమార్. ఒకవేళ 75 లక్షలు ఇవ్వడానికి రెడీ అయితే టాబు ఆ వేషం వేసేస్తుంది. మరి ఇలాంట ప్పుడే కదా డిమాండ్ చేయగల్గేది!



అంది.

నాది కూడా అదే అభిప్రాయం కాబట్టి ఆవిడ్ని సమర్థించబోయేంతలో ఆయన మొదలెట్టాడు ఎటో చూస్తూ..

"ఎవరన్నారు ఉద్యోగంలో మాత్రమే చదువుకు ప్రయోజనం కలుగుతుందని. ఇష్టమైన పనితో, నలుగురికి మంచి చేసే పనిలో కూడా విద్యకు సార్థకత లభిస్తుంది. సంతృప్తినిస్తుంది.

మన హేమంత్‌గారినే ఉదాహరణగా తీసుకో. శేఖరం కంటే ఎక్కువే చదువుకున్నారు. సొంత కంపెనీ, వ్యాపారం వున్నా యిక్కడికొచ్చి వ్యవసాయం చేస్తున్నారు. దేశవిదేశాల్లోని వ్యవసాయానికి సంబంధించిన కొత్త పద్ధతుల్ని సంపాదించుకొచ్చి వాటినిక్కడ ప్రవేశపెట్టి ప్రయోగాలు చేస్తున్నారు. వాటి ఫలితాలను మిగతా రైతులకూ వివరిస్తున్నారు"

కాఫీ పూర్తి చేసి నావైపు చూస్తూ "మేం కూరగాయలు ఎక్కువగా పండిస్తామమ్మా. కొన్నేళ్ళనుంచైతే కొత్తదనం లేని సాగుతో, దిగుబడులు సరిగ్గా లేక చాలా నష్టపోయాం. ఈమధ్యే అబ్బాయి చొరవతో విదేశం నుంచి విత్తనాలు దిగుమతి చేసుకుని, అక్కడి పరిజ్ఞానం తెల్సుకుని ప్రయోగాత్మకంగా సాగుచేసాం. నేనూహించనంత మంచి ఫలితం వచ్చింది. మరి చెప్పండి హేమంత్‌గారి విద్యేమన్నా వృథా అయ్యిందా?"

నేనేదో ఆలోచిస్తుండటం చూసి "అహ..అలాగని చదూకున్న వారంతా వచ్చి వ్యవసాయం చేయండని కాదు నా ఉద్దేశం. ఏదైనా గొప్పగా సాధించేందుకు ఈ రంగం కూడా మంచి వేదికే అని నా అభిప్రాయం" అంటూ ముక్తాయించారు.

నిజం చెప్పొద్దూ హేమంత్ గురించి గొప్పగా చెప్తుంటే నాకు పుత్రోత్సాహం కల్గింది.

* * *

వారం రోజులు చాలా వేగంగా గడిచిపోయాయి. తెల్లారుఝామున కోడలి సుప్రభాతం వింటూ నిద్రలేవటం, స్వచ్ఛమైన వాతావరణంలో రోజు గడిచిపోవటం అలవాటైపోయాయి. ఇంకా వుండాలనిపిస్తున్నా, యింపార్టెంట్ మీటింగ్స్ వున్నాయంటూ హైదరాబాద్ నుంచి ప్రియ ఫోన్ చేయటంతో మరుసటిరోజు ప్రయాణం పెట్టుకున్నాం.

రాత్రి మిద్దెపై చుక్కల్ని లెక్కబెడుతూ పడుకోనున్నా..హేము వచ్చాడు. కంప్లైంట్ చేస్తూ 'తొరగా వెళ్ళిపోతున్నామని'. కావాలనే అడిగా, "మమ్మల్నొదిలి వుండలేని వాడిని సంవత్సరమంతా ఎలా వున్నావురా?" అని.

గుచ్చుకున్నట్టుంది. చప్పున చూపు మార్చేసాడు.

"అమ్మా! నీకింకా కోపం తగ్గలేదా?" అన్నాడు. మాటలు రానట్టు కాసేపు మౌనంగా వుండిపోయా. చల్లగాలి మాపై నుంచి మెల్లగా వెళ్ళిపోతోంది. కాసేపాగి అసంకల్పితంగా అన్నాను...

"హేమూ! లైఫ్‌లో ఓ స్టేజ్ వుంటుందిరా, డబ్బు సంపాదన అనే అవసరం, చాలా విషయాలు, సంతోషాలకంటే విలువైనదైపోతుంది. ఈ ఊరొదిలి మేము సిటీకి ఎందుకు వెళ్ళామో, అక్కడ నిలదొక్కుకోవటంలో ఎలాంటి పరిస్థితుల నుంచి ప్రయాణించామో నీకు కొంతవరకే తెలుసు. ఆ టైంలో మాలో ఎంత యిన్‌సెక్యూరిటీ వుండిందో, ఎంత మెంటల్ స్ట్రగుల్ చేసామో నీకు తెలీదపు. నీకూ, ప్రియకూ అలాంటివి ఎదురవకూడదనే మా తాపత్రయం. అందుకే నువ్విక్కడి వస్తానంటే నేను అంగీకరించలేదు..



## దటీజ్ ఇలియానా!

ఇలియానాని తెలుగు తెరకి 'దేవదాసు' సినిమా ద్వారా వై.వి.ఎస్.చౌదరి పరిచయం చేసిన సంగతి అందరికీ తెలుసు. ఈ సినిమా తర్వాత టాలీవుడ్‌లో స్టార్‌గా ఎదిగిన ఇలియానా ఆయన డైరెక్షన్‌లో మళ్లీ నటించలేదింతవరకు. ఇప్పుడు తిరిగి చౌదరి సినిమాలో ఇలియానా హీరోయిన్‌గా నటించబోతున్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి. ఓ కొత్త హీరోకి జోడీగా ఇలియానా నటించవచ్చునని చెబుతున్నారు. తన కెరీర్ సూపర్ హిట్‌తో మొదలై తారాపథానికి చేరుకోడానికి కారకుడైన చౌదరి అంటే ఇలియానాకి ఎంతో గౌరవం. అందుకనే ఆయన అడగ్గానే ఠక్కున ఒప్పేసుకుందిట.

కానీ నచ్చిన పని చేయటంలో సంతోషం సంతృప్తి వుంటుందనేది నిజం. దానర్ని పొందటమూ విజయమే. ఈరోజు నిన్ను, నువ్వెంచుకున్న దారిలో విజయం సాధిస్తుంటం చూసి గర్వంగా వుంది. నీ పనిలో నువ్వు నిర్విరామంగా కృషి చేయ్" అని సర్పంచ్‌గారి మాటల్ని, యిక్కడికొచ్చాకనే చూసిన వాడి కార్యక్రమాల్ని గుర్తుచేసుకుంటూ.

మిద్దెపైకొంగిన కొబ్బరాకుల జల్లెడలోంచి వెన్నెల మాపై కురుస్తోంది. హేము నా ఒళ్ళో తలపెట్టుకుని నిద్రపోయాడు.

* * *

ఉదయం బయల్దేరేముందు, పూజగదిలో అడిగింది కోడలు "యిక్కడికి పర్మనెంట్‌గా ఎప్పుడొచ్చేస్తున్నారత్తయ్యా" అని.

ఆలోచిస్తూ బైటికొచ్చి..కారెక్కుతూ మాటిచ్చా "వచ్చే యేడాది రిటైర్మెంట్ ప్రకటించుకున్న తర్వాత" అని.

సగం సంభాషణ విన్న తండ్రీ కొడుకులు అర్థంగాక మొహాలు చూసుకుంటున్నారు.